క్లుప్తంగా

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వేముల నాగసుగుణ, షేక్ జానీ పాషా, కప్పగంతుల సీతామహాలక్ష్మి, అల్లి పుష్ప, వాడపల్లి సుశీల, చీపి లక్ష్మీ, ఆర్.సునీతదేవి, వేమిశెట్టి లీలావతి, హస్తి రాంబాయమ్మ మృతిచెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్.వి. ప్రసాద్, అగర్వాల్, వాసన్ ఐ బ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్.అనంత పద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు.

సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బులు

రఘునాథపాలెం: మండలంలో ప్రభుత్వం సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ చేస్తున్నట్లు ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కరెంటు బిల్లులు కట్టించుకునే దగ్గర ఈ బల్బుల అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. గత 3 నెలలలో ఏదైనా ఒక కరెంట్ బిల్లును చూయించి 5 బల్బులను 3 సంవత్సరాల వారంటీతో పొందవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9390425287 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు

ఖమ్మం మామిళ్లగూడెం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ కోరారు. గురువారం ఖమ్మంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత వైద్యం, పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంతో పాటు కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం తదితర ప్రాంతాల్లో నిర్వహించిన వైద్య శిబిరాలకు మంచి స్పందన వస్తున్నట్లు తెలిపారు. సొసైటీ వైస్‌చైర్మన్ ఆర్.రవీందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ కార్య నిర్వాహణ అధికారి సూర్యప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్దన్‌రావు, సభ్యులు గజేంద్రుల నాగేశ్వరరావు, ఎండి.గౌస్, సాయికుమార్, డాక్టర్ హరినాథ్ బాబు, నర్సు, సింధుప్రియ పాల్గొన్నారు.

పంటల సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

కామేపల్లి: రైతులు యాసంగిలో సాగుచేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి కోరారు. గురువారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. పంటల సాగు వివరాలను తప్పనిసరిగా క్లస్టర్ పరిధిలోని ఏఈఓ వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ పరిధిలోని ఏఈఓలు కూడా పంటల సాగు వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఏఈఓ మహేష్, జగదీశ్వర్, మున్నీ, ప్రతిభ, ఉష పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

కూసుమంచి: తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దేవరకొండ రవికిరణ్, పరుచూరి కృష్ణారావును ఎన్నుకోగా వారితో పాటు ఉపాధ్యక్షులుగా విజయలక్ష్మీ, శ్రీనివాసరాజు, కోశాధికారిగా కృష్ణ, కార్యదర్శులుగా బాబురావు, నర్సింహారావు, విజయలక్ష్మీ, వీరబాబు, జమీల్, రమేష్, ఆడిటర్‌గా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.

ఎల్‌ఓసీ అందజేత

ఖమ్మంవన్‌టౌన్: పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీలను గురువారం కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ అందజేశారు. నగరానికి చెందిన ఎం.సరోజిని, కుంచం రామకృష్ణ, నాగశ్రీలు అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సీఎంఆర్‌ఎఫ్ సాయం కోరారు. దీంతో సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఒక్కొకరికి రూ.2.50 లక్షల విలువైన ఎల్‌వోసీని మంజూరు చేయించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని బైపాస్ రోడ్‌లో ఉన్న తారక రామా కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో సొసైటీ క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు గురువారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు మహంకాళి మల్లిఖార్జున్, తారక రామా ఆటోనగర్ అధ్యక్షులు కేశగాని రవి, కనకం జనార్దన్, లక్ష్మణ్, సీతారాం రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కేవీ చారి, మట్టా బీమయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరుకారం
వినోద	గుంటూరుకారం
సాయిరాం	గుంటూరుకారం
ఆదిత్య	గుంటూరుకారం
శ్రీనివాస	గుంటూరుకారం
సుందర్	హనుమాన్

- ఖమ్మం గాంధీచౌక్

దుబ్బతో దుంపతెగుతోంది..

- వాహనాల తిరగడంతో లేస్తున్న దుమ్ముధూళి
- తారు రోడ్డు వేస్తేనే రాకపోకలు సాగనిస్తామంటున్న ప్రజలు
- టిప్పర్లను అడ్డుకుని కందకం తవ్విన వైనం



కందకం తవ్వించిన గ్రామస్తులు



రఘునాథపాలెం: మండల కేంద్రమైన రఘునాథపాలెం జంక్షన్ మీదుగా నిత్యం పదుల సంఖ్యలో క్రషర్ మిల్లుల టిప్పర్లు వచ్చివెళ్తుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలే కాక బస్టాండ్ సెంటర్‌లో వేచి ఉండే వారు ఇబ్బంది పడుతున్నారు. మిల్లుల నుంచి కంకర తీసుకెళ్తుండడంతో దుబ్బలేస్తుండగా స్థానికులు వాహనాలను గురువారం అడ్డుకుని నిరసన తెలిపారు. బీటీ రోడ్డు నిర్మించాకే వాహనాలు వెళ్లాలని, అప్పటివరకు రానిచ్చేది లేదని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మందా బుచ్చిబాబు ఆధ్వర్యాన గ్రామస్తులు నాలుగు రోజులుగా టిప్పర్లను అడ్డుకున్నారు. అదేరోజు కందకం తవ్వగా మళ్లీ దాన్ని పూడ్చివేసి గురువారం రాకపోకలు మొదలువడంతో ఆందోళనకు దిగారు. ఇరవై ఏళ్లుగా కంకర మిల్లులకు చెందిన టిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాలు వచ్చివెళ్తుండడంతో దుమ్ముధూళి సమస్యనే కాక రహదారులపై గుంతల పడ్డాయని ఆరోపించారు. అలాగే, వాహనాల అతివేగంగా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఇక మిల్లుల్లో ఎక్కువ మోతాదుతో పేలుడు సామగ్రి, జిలెటిన్ స్టిక్స్ వాడకంతో ఇళ్లకు పగుళ్లు వచ్చాయని ఆరోపించారు. ఇకనైనా తారురోడ్డు వేసే వరకు వాహనాలను వెళ్లనిచ్చేది లేదంటూ గురువారం మరోమారు కందకం తవ్వించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిబాబుతో పాటు బోడా కూన, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మంత్రి తుమ్మల పర్యటన



వడ్డెర ఓబన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు. మూడు బొమ్మల సెంటర్‌లో స్వాతంత్ర సమర యోధుడు ఒడ్డెర ఓబన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఇళ్లకు వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సాధు రమేష్ రెడ్డి, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మలీదు జగన్, కొప్పెర ఉపేందర్, మిక్కిలినేని నరేందర్, నాగండ్ల దీపక్ చౌదరి, రమేష్, కల్యాకుంట్ల గోపాల్, కొడుమూరి మధు, లక్ష్మణ్, బొమ్మ ఉదయ్, గజ్జల వెంకన్న, వెన్న పండు, నల్లమల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

భక్త రామదాసు కళాక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలి

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని ఖమ్మం కళాపరిషత్ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అభ్యర్థించారు. ఈ మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు వీవీ.అప్పారావును ఆయన గృహంలో సందర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళా పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత కళాక్షేత్రంలో సమస్యలను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకొవచ్చారు. ప్రతినిధుల అభ్యర్థనకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తమ ప్రభుత్వం కళాకారులపై సానుకూలంగా వ్యవహరిస్తుందని, తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు.

రైతుల నుండి తీసుకున్న భూములు ఇచ్చేయాలి



మాట్లాడుతున్న యర్రా శ్రీకాంత్

ఖమ్మంమయూరిసెంటర్: మాణిక్యారం, ఎర్రబోడు రైతుల నుంచి బలవంతంగా తీసుకున్న పోడు భూములను తిరిగి ఇవ్వాలని సీపీఎం ఇన్‌చార్జ్ జిల్లా కార్యదర్శి యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఏడు దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేస్తున్న కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాలకు చెందిన గిరిజన పేద రైతుల నుంచి హరితహారం పేరుతో అధికారులు 200 ఎకరాలు బలవంతంగా తీసుకున్నారన్నారు. తీసుకున్న భూమికి ప్రత్యామ్నాయ భూములు చూపుతామని మభ్యపెట్టి భూములు చూపకుండా కాలయాపన చేశారన్నారు. అనేక సార్లు ఆందోళనలు చేసినా పట్టించుకోలేదని, దీంతో రైతులు కొన్ని చెట్లను నరికితే ఆరుగురిపై కేసులు నమోదు చేశారన్నారు. వెంటనే రైతులకు భూములు తిరిగి ఇవ్వడంతో పాటు ఎఫ్‌ఆర్‌వోపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. పొన్నం వెంకటేశ్వరరావు, వీరభద్రం, కోటేశ్వరరావు, వై.విక్రమ్, బండి రమేష్, మాచర్ల భారతి పాల్గొన్నారు.

ట్రస్మా గౌరవ సలహాదారుగా అప్పారావు



ఖమ్మం సహకారనగర్: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) ఖమ్మం డివిజన్ సలహాదారుగా నగరంలోని గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ టీవీ అప్పారావు ఎన్నికయ్యారు. నగరంలోని విన్‌ఫీల్డ్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో అప్పారావును ఏకగ్రీవంగా ఎకున్నట్లు తెలిపారు. అప్పారావును ఫేమా కన్వీనర్ ముప్పా శ్రీనివాసరావు, నాయకులు కేసా వీరన్న, ఐవి రమణారావు, జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, ఖమ్మం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జాఫర్ మతిన్, పోలవరపు శ్రీకాంత్ పలు పాఠశాలల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

ఆర్చరీ పోటీల్లో ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

ఖమ్మం స్పోర్ట్స్: ఖమ్మంలోని కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభ చాటారు. యూనివర్సిటీ స్థాయి క్రీడల్లో కాకతీయ యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిన బి.అనిల్, సీహెచ్.వంశీ తృతీయస్థానంలో నిలిచారు. వీరిని కరస్పాడెంట్ ఉషాకిరణ్, ప్రిన్సిపాళ్లు డాక్టర్ సీహెచ్.రాధాకృష్ణ, రోజారాణి, పీడీ సీహెచ్.రాజేష్ అభినదించారు.

వేగవంతంగా దరఖాస్తుల ఆన్‌లైన్



దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

తిరుమలాయపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీల అమలు కోసం ఇటీవల ఆయా గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ కార్యక్రమం శరవేగంగా సాగుతుంది. మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో 22,450 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 5 నుండి 65 మంది సిబ్బందితో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. ఈ మేరకు ఆన్‌లైన్ కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ విజయనిర్మల, ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు, తహసీల్దార్ రామ్‌ప్రసాద్, ఎంపీఓ రాజేశ్వరి తదితరులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తప్పులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. గురువారం నాటికి 17వేల దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తిగుళ్ల శ్రీనివాస్ తెలిపారు. సంక్రాంతి పండుగ నాటికి అన్ని దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తవుతుందని తెలిపారు.

ముగ్గుల పోటీలు

ఖమ్మంగాంధీచౌక్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో వాసవి వనిత క్లబ్, వాసవి గ్రేటర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతి హైమావతి, ద్వితీయ బహుమతి వాసవి, తృతీయ బహుమతి వాణిలకు అందజేశారు. న్యాయవాది సుజాత, ఓంకార్, నిర్వాహకులు శశికళ, సీతామహాలక్ష్మీ, స్వరూప, విజయలక్ష్మీ, భవాని, అనురాధ, నారాయణి, ఉష, శ్రీదేవి, పాల్గొన్నారు.

కోర్టులో మహిళా న్యాయవాదులకు..

ఖమ్మం లీగల్: ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా న్యాయవాదులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. బిఎస్.జగ్జీవన్ కుమార్ హాజరవ్వగా న్యాయ నిర్ణేతలుగా న్యాయమూర్తులు ఆశారాణి, శాంతి లత , కె.దీపా , గోపిక నాగశ్రావ్య, మాధవి వ్యవహరించారు. ఈమేరకు మొదటి బహుమతి ఎం.ఉమారాణి, రెండో బహుమతి టి.లలిత రాణి, మూడో బహుమతి ఎ.తారకేశ్వరి గెలుచుకున్నారు. బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, ఉపాధ్యక్షుడు మాదిరాజు లక్ష్మీ నారాయణ, మహిళా ప్రతినిధి కెవివి.లక్ష్మీ, న్యాయవాదులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, సంతూర్ వారి సౌజన్యంతో మాటూరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమయ్యాయి. విజేతలకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ రాయల నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. వాసవి క్లబ్ ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం లీగల్: కోర్టులో ముగ్గుల పోటీలు..



ఖమ్మంగాంధీచౌక్: గుంటుమల్లేశ్వర ఆలయంలో..



నేలకొండపల్లి: బహుమతుల ప్రదానం..

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన బొల్లం సైదులు అనే రైతు ఇంట్లో విద్యుత్ ప్రమాదం సంభవించి సర్వస్వం కోల్పోగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం పాలేరు డివిజన్ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బాధిత రైతు కుటుంబాన్ని ఆయనతో పాటు పలువురు నాయకులు పరామర్శించి ఘటనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్మంతరావు, గంగాధర్, కర్ణబాబు, డాక్టర్ బాబు, బొల్లం వెంకన్న, నర్రా వెంకన్న పాల్గొన్నారు.

కరాటే టోర్నీలో కాంస్యం



పతకం సాధించిన విఘ్నేష్

ఖమ్మం స్పోర్ట్స్: జాతీయ స్థాయి పాఠశాలల కరాటే పోటీల్లో ఖమ్మంకు చెందిన గోపతి విఘ్నేష్‌కు కాంస్య పతకం దక్కించుకున్నాడు. పంజాబ్ రాష్ట్రం లూధియానాలో ఇటీవల జరిగిన పోటీల్లో అండర్–19 విభాగం నుంచి తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించిన విఘ్నేష్ 82 కేజీల కేటగిరీలో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. ఆయనను క్రీడా సంఘం జిల్లా కార్యదర్శి మూసాకలీం, కోచ్ గోపతి సైదులు అభినందించారు.

అండర్–17 క్రికెట్ జట్టుకు ఎంపిక



బి.శ్రీజన్

ఖమ్మం స్పోర్ట్స్: తెలంగాణ పాఠశాలల క్రీడాపోటీల్లో పాల్గొనే అండర్–17 రాష్ట్ర క్రికెట్ జట్టుకు ఖమ్మంకు చెందిన బి.శ్రీజన్ ఎంపికయ్యాడు. బీహార్ రాష్ట్రం పాట్నాలో ఈనెల 15నుంచి జరగనున్న పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శ్రీజన్‌ను కోచ్ జి.వీరేష్‌గౌడ్ అభినందించారు.

రేపు పుష్పయాగం

ఖమ్మంగాంధీచౌక్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం నగరంలోని కమాన్ బజార్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి పుష్పయాగాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ యుఖ్య కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించే ఈ పుష్పయాగానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈఓ కోరారు.

ఉచిత వైద్యశిబిరం

రఘునాథపాలెం: మండల కేంద్రమైన రఘునాథపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్, గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో వెగ్గళం రాధాకృష్ణ అధ్యక్షతన గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ గుడిపూడి శారద, రెంటాల ప్రసాద్ , కాపర్తి వీరాచారి, రాజయ్య, తులసీదాస్, మంద సంజీవరావు, ఎల్.జయరాజ్, నందిపాటి అభిషేక్, తిమోతి, జీవరత్నం, జగన్, దానియల్ బోడ, ఎర్నస్టుపాల్, లాజర్ , సురేష్ , జోషఫ్ నాయక్ , కూరపాటి సామ్యూల్ పాల్గొన్నారు.

గోశాలకు దాణా, నగదు వితరణ



వరిగడ్డితో స్తంభాద్రి సేవా సమితి ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగర పరిధిలోని ఓం శ్రీ కృష్ణ గోశాలకు శ్రీ స్తంభాద్రి సేవా సమితి రూ. 55 వేల విలువైన దాణా, రూ. 15 వేల నగదును గురువారం వితరణ చేసింది. నూతన సంవత్సరం, మార్గశిర బహుళ అమావాస్య సందర్భంగా సేవా సమితి గోశాలకు కార్యక్రమాన్ని నిర్వహించింది. వ్యాపార వర్గాలు, దాల్ మిల్లులు, వివిధ మిల్లుల యజమానులు దాణాను, చెరుకూరి రామారావు గోశాలకు గరకు స్తంభం ఏర్పాటుకు రూ. 15 వేలను అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస రావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, సోమారపు సుదీర్, పెనుగొండ సాయికుమార్, చల్లా రమేష్, వజినేపల్లి నరసింహారావు, జల్లేపల్లి శ్రీరామారావు, సురేష్, ఉమాశంకర్, రామ్మోహన్‌రావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సురేంద్రనాథ్, శ్రీనివాస రెడ్డి, గోశాల బాధ్యులు కేసీ హనుమంతరావు, ఓం నారాయణ, చైన్సింగ్ రాజపురోహిత్ పాల్గొన్నారు.

వ్యాపారుల తీరు మారలే..!

- దుకాణాలపై కేసు నమోదు



వ్యాపారులతో మాట్లాడుతున్న పోలీసులు

నేలకొండపల్లి: నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారులు రోడ్ల పైన దుకాణాలు నిర్వహిస్తున్నారు. పోలీసులు పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోవటం లేదు... మేమింతే అంటూ రోడ్డు పైనే దుకాణాలు నిర్వహించటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి తోడు వ్యాపారస్తులు పోటీలు పడి రోడ్డును ఆక్రమిస్తున్నారు. మండల కేంద్రంలో ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారిపై పలువురు వ్యాపారస్తులు సామాన్లు పెడుతున్నారు. అంతే కాకండా ఒకరిని చూసి ఒకరు పోటీలు పడీ దుకాణాలను రోడ్డు పైకి తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఇరువురు వ్యాపారస్తులు ఘర్షణకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సామాన్లను వెంటనే తీసేయాలని ఆదేశించారు. రోడ్డు ఆక్రమించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించినందుకు ఇరువురు వ్యాపారస్తులపై కేసు నమోదు చేశారు.

విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు

విద్యాసంస్థల్లో సంక్రాంతి శోభ అలరించింది. ఈ మేరకు పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబురాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేశారు. ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి రంగులతో అలంకరించారు. గాలిపటాలు ఎగురవేశారు. బొమ్మలకొలువులు ఏర్పాటుచేశారు. ఈ మేరకు చిన్నారులపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. విద్యార్థుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్ పాఠశాలలో..



రెజొనెన్స్ శ్రీనగర్‌లో భోగి మంటలు..



ఖమ్మంఅర్బన్, రఘునాథపాలెం: గణేశ్వరం పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు



కూసుమంచి: కస్తూర్బా విద్యాలయంలో



ఖమ్మం సహకారనగర్: త్రివేణి పాఠశాలలో..



ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో..



కూసుమంచి ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు



శ్రీచైతన్య ఒలంపియాడ్‌లో..



వికాస్ స్కూల్‌లో ..



స్మార్ట్‌కిడ్జ్ స్కూల్‌లో..



న్యూవిజన్‌లో..



రెజొనెన్స్ ఇన్ఫోలో..



బల్లేపల్లిలోని బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాలలో..